తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
27.02.2025 | పేజీలు : 08
Follow :

# హర హర మహాదేవ



## వేములవాడ రాజన్న క్షేత్రంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

భక్తజన సంద్రమైన పట్టణం •పట్టు వస్త్రాలు సమర్పించిన కేంద్రమంత్రి బండి సంజయ్

రాజన్నను దర్శించుకున్న కవిత .. ఉత్సవాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది



**వేములవాడ (జనంసాక్షి)** హర హర మహాదేవ శంభో శంకర శివన్నమా స్మరణ తో మారుమోగిన వేములవాడ రాజన్న క్షేత్రం. మహాశి వరాత్రి సందర్భంగా మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవంలో తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కోడే మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారి దర్శనానికి క్యూలైన్ ద్వారా బారులు తీరారు. మహాశివరాత్రి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి భక్తులు గంటల తరబడి క్యూ లైన్ లో నిరీక్షించారు. ప్రదనా ద్వారానికి పోలీసులు తాళం వేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు, రాజన్న దర్శనం కోసం తెల్లవారుజాము నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఆలయ ప్రధాన ద్వారం గేటుకు తాళం వేసి ఉండడంతో భక్తుల మధ్య తోపులాట జరిగింది విషయం తెలుసుకున్న ఆలయ ఈవో ఘటన స్థలానికి వెళ్లి భక్తుల రద్దీ దృశ్య 11 గంటలకు గేటుకు తాళం తీసి భక్తులకు దర్శనం కల్పించారు.

### ఉత్సవాలను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది

మహాశివరాత్రి సందర్భంగా దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహాశివరాత్రి ఉత్సవాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులు క్యూలైన్, గుండం, ఆలయాల పరిసరాలను పరిశీలించారు. క్యూలైన్లలో శానిటేషన్ విని వెంటనే చేయాలని సూచించారు. భక్తులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అడిగి తెలుసు కున్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారుఅలాగే శివ స్వాముల లైన్ పరిశీలించి స్వాములతో కాసేపు ముచ్చటించారు.





స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత

రాజరాజేశ్వర స్వామిని ఎమ్మెల్సీ కవిత దర్శించు కున్నారు. బీఆర్ఎస్ పార్టీ హయాంలో మొదలైన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కొనసాగాలని అన్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవా డలోని రాజన్నను దర్శించుకున్న అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణకు కొంగు బంగారం లాంటి



రాజ రాజేశ్వర స్వామి వారి కరు ణాకటాక్షాలు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

మిగతా 2లో..



# నేడే ఎమ్మెల్సీ ఎన్నికలు

## మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు, కరీంనగర్లో 103
- కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ

- ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
- 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్ లో స్వీకరణకు సర్వం సిద్ధం
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 26 (జనంసాక్షి) :** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, ఉపాధ్యాయ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లు 3లక్షల 55 వేల 159 ఉన్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అన్ని జిల్లాలలో కలిపి 499 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 274 టీచర్స్ పోలింగ్ స్టేషన్లో ఉన్నాయని వివరించారు. 93 కామన్ పోలింగ్ స్టేషన్లు ( గ్రాడ్యుయేట్స్, టీచర్స్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో 773 పోలింగ్ స్టేషన్లో ఎన్నికలు జరుగుతాయని

మిగతా 2లో..




# గుర్తింపు సంఘ నాయకులతో జీఎం సమావేశం



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి రామగుండం ఏరియా-1 జీఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులతో జీఎం డి. లలిత్‌కుమార్ అధ్యక్షతన ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు.సమావేశంలో సమస్యలపై జీఎం సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సామావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కరించామన్నారు.మరికొన్ని పరిష్కరించాల్సి ఉందన్నారు. అన్నింటికి సానుకుల వాతావరణంలో పరిష్కారం లభిస్తుందని జీఎం పేర్కొన్నారు.ఈ సమావేశంలో గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలపై చర్చించారు.ఆర్‌జీ-1ఏరియా లెవెల్ స్ట్రక్చర్ కమిటీ

మిగతా 2లో..

# కేసీఆర్ పాలనలో పచ్చగా తెలంగాణ..

## కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్‌గా మారింది: మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ ఉద్యమ మహా నాయకులు సిఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పదేళ్లు పచ్చగా కళకళలాడిందని,అసమర్థ కాంగ్రెస్ పాలనలో కరువుకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని,నాడు గోదావరినది నిండుకుండలా జలకల సంతరించుకుంటే, నేడు కాంగ్రెస్ పాలనలో గోదావరినదిలో నీళ్లు లేక వెలవెలబోతుందని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరినదిని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేసీఆర్ ఎంతో గొప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి గోదావరినదిని నిండుకుండలా మార్చరన్నారు.కేసీఆర్ ప్రభుత్వం హయాంలో ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో

మిగతా 2లో..

## ధర్మారంలో విషాదఛాయాలు



**కోనరావుపేట(జనంసాక్షి):** బుధవారం పొట్ల రాకేష్ ఆత్మహత్య మరువకముందే మహాశివరాత్రి పండరోజున ధర్మారంకు చెందిన మురళి(75) గుండెపోటుతో మృతి చెందడం తో ధర్మారంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిన్నటి వరకూ అందరితో కలిసి ఉన్న వ్యక్తిహఠాత్తుగా మరణించడం అందరినీ కలిచివేసింది.ఒక్కరోజు వ్యవధిలో ధర్మారంలో ఇద్దరు మృతిచెందడం, మురళికి పిల్లలు లేకపోవడంతో భార్య మంగవ్వే భర్త చితికి అంతక్రియలు నిర్వహిచడంతో గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు

## మాజీ కౌన్సిలర్ తిరుపతి ఆశయాలను కొనసాగిద్దాం..



**గోదావరిఖని, జనంసాక్షి:** ప్రజా ఉద్యమ నాయకుడు, మాజీ కౌన్సిలర్ తన ఇంటి పేరుని సిపిఐగా మార్చుకొని అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన మార్కపురి తిరుపతి 9వ వర్ధంతి సభ స్థానిక ఎల్బీనగర్లోని సీపీఐ జెండా వద్ద శాఖ కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషికమోహన్, సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ హాజరై సిపిఐ తిరుపతి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ఉద్యమ నాయకుడు, నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడుతూ, కమ్యూనిస్టు పార్టీ పక్షాన మొదటిసారి కౌన్సిలర్గా ఎన్నికై, ప్రజావాణిని కౌన్సిల్లో విన్నవించిన వ్యక్తి అని కొనియాడారు. రామగుండం కార్పొరేషన్ ప్రాంతంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ప్రజా ఉద్యమాల ద్వారా పొందారని వారన్నారు.ఎల్బీనగర్లో నిర్మించబోయే సిపిఐ తిరుపతి స్మారక భవన్ ఆ ప్రాంతంలో ప్రజలకు అండగా ఉద్యమాలకు నిలయంగా మారాలని వారి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు రేణిగుంట్ల ప్రీతం, రాణవేణి సుదీర్ కుమార్, ఆసాల నవీన్, సాదుల శివ, తిరుమల, బూడిది మల్లేష్, రొంటాల లింగయ్య,సదానందం ,శ్రీనివాస్,మొండి, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలన...



ముత్తారం ఫిబ్రవరి 26(జనంసాక్షి)ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలో నిర్వహించే పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు మండల తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎస్సై గోపతి నరేష్ ఎంపీడీవో సురేష్ తెలిపారు. వారి ఇరువురు కలిసి బుధవారం రోజున మండల కేంద్రంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు

## బిజెపి జిల్లా అధ్యక్షుడికి సన్మానం



ముస్తాబాద్ (జనంసాక్షి): ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ మరియు బూత్ కమిటీల అధ్యక్షులు బుధవారం మహాశివరాత్రి సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోతుగల్ గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## హరినామస్మరణతో మారుమోగిన శివాలయాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 26 (జనంసాక్షి)** బుధవారం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొనికామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న శివాలయాల్లో శివనామ స్మరణతో దేవాలయాలు మారుమోగాయి. కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలం మద్దికుంట బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తుల తాకిడితో కిటకిటలాడింది. అదేవిధంగా తాడ్వాయి మండలం సంతాయిపేట్ గ్రామ శివారులోని బుగ్గ రామలింగేశ్వరాలయం, కామారెడ్డి మండలం టేక్రియాల్ గ్రామంలోని శివాలయం, రామారెడ్డి మండలంలోని పోసాన్ పెట్ గ్రామ శివారు ఎలాలోగల లగేశ్వరాలయం, ఈ దేవాలయాల్లో భక్తులు తమ మొక్కులు తీర్చుకొని టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సంవత్సరంలో తమను గ్రామ ప్రజలను చల్లగా దీవించాలని కోరుకున్నారు. కాగా మహా శివరాత్రి వేళ మద్దికుంట గ్రామంలోని శ్రీ బుగ్గ రామ లింగేశ్వర ఆలయాన్ని సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ బుధవారం దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా ఆలయాలు శివ నామస్మరణతో మార్మోగుతున్నాయని,ఈ ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు పోటేత్తారని. త్రినేత్రుడిని స్మరిస్తూ.భక్తి పారవశ్యంలో మునిగి తేలుతున్నారన్నారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు ప్రజలందరూ నిర్వహిస్తున్నారన్నారు.ముఖ్యంగా మద్దికుంట బుగ్గ రామేశ్వర ఆలయంలో లక్షల సంఖ్యలో భక్తులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.మద్దిగుంట బుగ్గ రామేశ్వరుడు తన శక్తితో నా ద్వారా అభివృద్ధి చేసే అవకాశం కల్పించడం నా అదృష్టం అన్నారు.దేశవ్యాప్తంగా శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి వేడకలు ఘనంగా జరుగుతున్నాయని, విశ్వనాధుడిని దర్శించుకునేందుకు ప్రజలు ఉదయం నుంచే బారులు తీరుతున్నారన్నారు.పలు ఆలయాల్లో శివున్నీ సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నాను అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు ఆర్టీసీ అధికారులు ఆయా దేవాలయాలకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూశారు.



## జిజ్ఞాస రాష్ట్రస్థాయి ప్రదర్శనకు..

### 'ఖని' ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల స్టడీ ప్రాజెక్టులు..

**గోదావరిఖని, జనంసాక్షి:** కళాశాల విద్యా కమిషనర్ డిగ్రీ విద్యార్థులలో పరిశోధనాశక్తి పెంపొందించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జిజ్ఞాస కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించే జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టుల పోటీలలో గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు తయారుచేసిన ఇంగ్లీష్ ప్రాజెక్టు..బోటనీ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు సెలెక్ట్ అయ్యాయి. ఈ క్రమంలో మొదటగా విద్యార్థులు (ఒక్కో ప్రాజెక్ట్లో ఆరుగురు విద్యార్థులు) ఎంచుకున్న అంశంపై ప్రాజెక్టును సిద్ధం చేసి పిపిటి ద్వారా వివరిస్తున్న వీడియోలను రాష్ట్రస్థాయి సెలెక్షన్ కమిటీకి పంపుతారు.ఇలా రాష్ట్రంలోని అన్ని (145) కళాశాలనుండి పంపిన ప్రాజెక్టులను రాష్ట్ర స్థాయి సెలెక్షన్ కమిటీ సభ్యులు పరిశీలించి, వడపోసి ఉత్తమ పరిశోధనా విలువలు కలిగిన నిత్య నూతనమైన ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపిక చేస్తారు.ఇలాంటి వాటిల్లో గోదావరిఖని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సిద్ధం చేసిన ఇంగ్లీష్, బోటనీ ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యాయి.విద్యార్థి పరిశోధకులు మార్చి నెల 6వ తేదీన నిర్వహించే పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకుంటారు.ఇంగ్లీష్ ప్రాజెక్ట్లో కళాశాల విద్యార్థులు వరుసగా యస్.లీలరాణి, యూ. నిక్షిత, ఏ.సాయిచరణ్, ఏ.శాంతిప్రియ, ఏ.భువనేశ్వర్ పాల్గొనగా, బోటనీ ప్రాజెక్టులో వరుసగా ఏ. రజిత, ఏ.శ్రావణి, ఎన్.అక్షయ్, నదియా,అంజుమ్ పాల్గొని ఈ ఘనత సాధించారు. ఇంగ్లీష్ ప్రాజెక్ట్కు డాక్టర్ జి.సుబ్బారావు సూపర్వైజర్గా వ్యవహరిస్తున్నారు. డాక్టర్ ఏ.సురేష్ సాంకేతిక సహాయం అందించారు.బోటనీ ప్రాజెక్ట్కు పి.సవిత సూపర్వైజర్గా వ్యవహరిస్తున్నారు. ఘనత సాధించిన ఇంగ్లీష్, బోటనీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివరావు, జిజ్ఞాస కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.శారద ఇతర అధ్యాపకులుసిబ్బంది ప్రశంసిస్తూ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## ఉగాది పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం..

గోదావరిఖని, జనంసాక్షి: వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వీఎస్ఎస్ఎస్) ఆధ్వర్యంలో విశ్వస నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాలలో పలురంగాలలో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, పండితులు, కవులు, కళాకారులకు, సంగీత, సాహిత్య, నృత్య, చిత్రలేఖన, శిల్ప, జానపద, మిమిక్రీ, ఇంద్రజాల, హరికథ, బుర్రకథ, ఒగ్గుకథ, కోలాటం, విద్య, వైద్య రంగాలలో సేవలందిస్తున్న వారికి జాతీయస్థాయి మానవత వెలుగు అవార్డ్స్-2025 ఉగాది పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్, లయన్, డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకునేవారు మార్చి 25లోపు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8977748838 నెంబర్లో సంప్రదించాలని సురభి శ్రీధర్ తెలిపారు.

## ఎన్నికల కేంద్రాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 26 (జనం సాక్షి): పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రానికి బుధవారం పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు. తదనంతరం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసిల్దార్ దశరథ్, రూట్ ఆఫీసర్ సల్మాన్, ఎస్సై మహేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, పోలింగ్ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు ఉన్నారు.



## హర హర మహాదేవ

వేములవాడ అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం కేసీఆర్ రూ. 250 కోట్లు ఖర్చు చేశారని చెప్పారు. అయితే, ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి ఆగవద్దని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ అభివృద్ధిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో గుడి చెరువు వద్ద 30 ఎకరాలను ప్రభుత్వం కొనుగోలు చేసి ఆలయానికి అందించిందని, ప్రస్తుతం అక్కడ అభివృద్ధి జరగడం లేదని స్థానికులు చెబుతున్నారని, కాబట్టి అక్కడ అభివృద్ధి పనులను కొనసాగించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు, తోట ఆగయ్య,న్యాలకోండ ఆరుణ-రాఘవ రెడ్డి,సిద్ధం వేణు,రామతీర్థపు మాధవి-రాజు,నిమ్మశెట్టి విజయ్,మారం కుమార్,గోలి మహేష్, సిరిగిరి చందు,జోగిని శంకర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్,ఈర్లపల్లి రాజు,పోతు ఆనీల్,నీరటి మల్లేశం,మంతె సంతోష్,ఆంజత్ పాషా,వెంకట్ రెడ్డి పోన్నం ఆనిల్,పులి ప్రసన్న,చిటి సంధ్య,కోమురవ్వ,పెరుమాండ్ల రవి,ఆసద్ పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ కవితకు గాజులు కొనిచ్చిన చల్మెడ



**వేములవాడ (జనంసాక్షి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధికి మహాశివరాత్రి పర్వదినాన విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మడ లక్ష్మీనంసింహారావు. ఆడబిడ్డ ఇంటికి వచ్చిందని సంతోషంతో బద్ది పోచమ్మ వద్ద పూజలు నిర్వహించుకునే అనంతరం అక్కడున్న దుకాణ సముదాయాలు తిరిగి కాసేపు భక్తులతో నగరవాసులతో ముచ్చటించి అక్కడ చిరు వ్యాపారుల వద్ద గాజులు కొని తెలంగాణ ఆడబిడ్డకు ఇచ్చారు. దీంతో కవిత పట్టలేని సంతోషంతో వేములవాడకు విచ్చేసిన నాకు ఆడబిడ్డగా స్వాగతం పలికారని సంతోషం వ్యక్తం చేసింది.

## గుర్తింపు సంఘ నాయకులతో జీఎం సమావేశం..

మూడవ సమావేశం - ఎజెండా అంశాలు, సమావేశం కోసం ప్రత్యేకంగా కొన్ని అంశాలను పేర్కొన్నారు. ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సెంట్రల్ సెక్రటరి స్వామి, రంగు శ్రీనివాస్, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్‌బాబు, అధికారులు చంద్రశేఖర్, కిరణ్ రాజ్‌కుమార్, జితేందర్‌సింగ్, వరప్రసాద్, రమేష్, రవీందర్‌రెడ్డి, వీరారెడ్డి, శ్రావణ్‌కుమార్, హన్మంత రావు, ఎఐటియుసి నాయకులు మాదన మహేష్, వెంకటరెడ్డి, మల్లిఖార్జున్, మిట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలనలో పదేళ్లు పచ్చగా తెలంగాణ..

గోదావరినదిపై తెప్పల పోటీలు నిర్వహించామని చెప్పారు.మహాశివరాత్రి పర్వదినం నాడు భక్తులు గోదావరినది స్నానం అచరించడం అనవాయుతిగా వస్తుందని, కాని స్నానాలు చేసేందుకు సరైనా నీరులేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని,ఇది కాంగ్రెస్ పార్టీ అసమర్ధత పాలనకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన మార్పు ఇదేనా అని ఆయన ప్రశ్నించారు.అబద్ధాలతో అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## పోలింగ్ బూతుకు చేరుకున్న ఎన్నికల సమగ్రి



**ముస్తాబాద్ (జనంసాక్షి):** మండల కేంద్రంలో ముస్తాబాద్ పట్టణంలో జిల్లా పరిషత్ పాఠశాలకు మూడు పోలింగ్ బూతులకు ఎమ్మెల్సీ బ్యాలెట్ బాక్సులు పోలింగ్ సమగ్రి చేరుకున్నాయి, పోలింగ్ ప్రక్రియనిర్వహణకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు























# శంభో శివ శంభో..

ఊరూరా శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు మారుమోగాయి మహాశివరాత్రి పురస్కరించుకొని పాలకుర్తి మండలం బుగ్గ రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్-మనాలిఠాకూర్ దంపతులు, ఎమ్మెల్యే పెద్దన్న అయోధ్య సింగ్ పూజలు నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అంతర్గాం,పాలకుర్తి మండలానికి సంబంధించిన నాయకులు,భారీ ఎత్తున తరలివచ్చిన ప్రజలు తదితరులు ఉన్నారు. గోదావరిఖని కోదండ రామాలయం శివాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్-మనాలిఠాకూర్ దంపతులు పూజలు నిర్వంచారు.మాజీ కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవంలో భాగంగా రథ యాత్ర లో శివపార్వతుల కళ్యాణంలో శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రసూన మనాలి రాజ్ ఠాగూర్ దంపతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట మండల కేంద్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివకళ్యాణం అశేష భక్తుల మధ్య వేద పండితులు భరత్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు శివరాత్రి ఉత్సవాలు సందర్భంగా పెద్దపల్లి పట్టణంలోని మడ్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సుల్తానాబాద్ మండలంలోని పలు శివాలయాలు ఉదయం నుండే భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, గుడి మిట్టపల్లిలో సైతం పక్క బృందం ఆధ్వర్యంలో చల్లటి మజ్జిగ ప్యాకెట్ల తోపాటు మంచినీటి వాటర్ బాటిల్స్ శివుడికి అత్యంత ఇష్టమైన పండ్లు పలా భిషేకాలు సిర ను అందించారు. మున్సిపల్ పరిధి పూసాలలో శంభు లింగేశ్వర స్వామి దేవాలయం లో మహా శివరాత్రి వేడుకలను, దేవాలయ కమిటీ చైర్మన్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ వేగోళం శంకర్ గౌడ్, పధ్నాలుగవ వార్డు మాజీ కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్ శంభు లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ లు కనుకుంట్ల ప్రమీల శ్రీనివాస్, పెగడ శ్యామ్, పిట్టల రమేష్, జూలూరి శ్రీనివాస్, పురం దిలీప్ కుమార్, పురం హరికిషన్, బుర్ర సురేష్ గౌడ్,
మేకల రాజయ్య, వేగోళం అనిల్ గౌడ్, గడ్డం అంజి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రెసిడెంట్ ఉస్తేం రవి, మాజీ ఎంపీటీసీ కంకణాల ఆశాలు,వేగోళం సుమన్, గడ్డం శంకర్ గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, గడ్డం శంకర్, చొప్పరి సది, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.యైటీంక్లయిన్ కాలని పట్టణములోని విశ్వకర్మ శివాలయములో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం ఆలయంలో ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య దంపతులు హెూమంలో పాల్గొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివాలయ అధ్యక్షులు నాగుమల్యాల రాజమౌళి ఆచార్యులు, ప్రధాన కార్యదర్శి బొజ్జ వెంకటస్వామి ఆచార్యులు, కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే మహాశివరాత్రి సందర్భంగా పట్టణములోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. బుధవారం శివక్షేత్రాలపై న్యూమారేడుపాకలోని నాగులమల్లికార్జున స్వామి ఆలయంలో, స్థానిక శివాలయంలో వేలాధి మంది భక్తులు స్వామి వారి దర్శనానికి బారులు తీరు స్వామివారిని దర్శించుకున్నారు. హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివాలయం భక్తుల నామస్మరణతో మారుమోగింది. గాంధారి మండల కేంద్రంలో గల శ్రీ భోగేశ్వర స్వామి శివరాత్రి ఉత్సవవార్షికోత్సవాలు అఖండ హరినామ సప్త నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులందరూ భోగేశ్వర ఆలయం లో ఉన్న లింగానికి అభిషేకం చేయడం జరిగింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా స్వర్గీయ డాక్టర్ వీరగంధం సుబ్బారావు, జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన వీరగంధం వసుంధర, వీరగంధం విష్ణువర్ధన్, మానస, దంపతులు కలసి లింగానికి 2 కేజీల 10 గ్రాముల వెండి తో తయారు చేయించిన నాగభరణం, అంతేకాకుండా అమ్మవారికి బంగారు హారం, తమకు తోచినంత గా భక్తి పరవశంతో ఇవ్వడం జరిగిందని వీరగంధం విష్ణువర్ధన్, తెలిపారు. గాంధారి మండల మండల కేంద్రంలోని భోగేశ్వరాలయం తోపాటు మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు భక్తులతో కిటికీటలాడాయి ఉదయం నుండి భక్తులు ఆలయాల చేరుకొని బోలా శంకరుని పంచామృతాలతో అభిషేకాలు చేశారు అంతేకాకుండా శివనమ స్వరములతో ఆలయాలని మార్మోగాయి మార్మోగాయి. గాంధారిలోని భోగేశ్వరాలయాం లోని స్వామి వారికి గాంధానికి చెందిన విష్ణువర్ధన్ సుమారు నాలుగు లక్షల విలువ గల కిలోల వెండి నాగ భరణం.. బంగారు హారం అమ్మవారికి వితరణ చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ పూజారి జంగం సంతోష్, మాజీ సర్పంచ్ సంజీవ్, శివసేవ సమితి సభ్యులు, వెంకటేశం శివ, బాలకృష్ణ శివ, రవి, జాను, ప్రభు, సురేష్ ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట మండలంలోని మహిమాన్విత శైవక్షేత్రమైన త్రిలింగ రామేశ్వర దేవాలయాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు.ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు రెడ్డి,నాయకులు రామచంద్రారెడ్డి,భీమ్ రెడ్డి,సంజీవులు,దివిటీ కిష్టయ్య,మునిగేపల్లి సంగయ్య,వేముల సంగయ్య,రవి గౌడ్,మధు, లింగం,శ్రీరామ్ గౌడ్,ఆలయ కమిటీ అధ్యక్షుడు కొమ్మ దత్తు,భక్తులు పాల్గొన్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ శివారులో ఉన్న బహుగుళ్ళ ఆలయాలలో మహాశివరాత్రి సందడి ప్రారంభమైంది బుధవారం రోజున ఆలయ సమీపంలోని ఊట బావి నుండి వచ్చే నీటితో పంపుల వద్ద భక్తులు స్నానమాచరించి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంతో పాటు వివిధ మండల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి బహుగుళ్ళ ఆలయాల్లో దేవతలను దర్శించుకుంటారుమాజీ సర్పంచులు మేడగొని సతీష్, వేల్పూరి సంపత్ రావు, గోవిందుల పద్మ ఆనంద్, బోకుంట రవి, అయిందాల రాజయ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు

రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ చైర్మన్ దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి దంపతులు కళ్యాణంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు. కళ్యాణం అనంతరం హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా గురువారం జాతర, అన్నదాన కార్యక్రమం వైభవంగా జరుగుతుందని, జాతర పన్నీర్ పాటలు చేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు , పిసిసి డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజిత్ రావ్ ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయం లో , రాజరాజేశ్వర శివాలయం లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక ప వారి వెంట మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,టీపీసీసీ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి గజ్జి రమేష్,ఇప్పపెల్లి గణేష్,మొగిలి రాజేందర్,గోపిడి నరేష్, బెల్లల రమేష్,రెబ్బాస్ మల్లేష్, నీరటి రవి,,నీరటి రాజు,సమీర్ దేవాలయ కమిటీ సభ్యులు దాసరి చిన్న రాజన్న , గాజే రాజన్న , గన్నరపు రాజకుమార్, గూడూరి గంగాధర్ , గాండ్ల రాజేందర్ , వెలిగేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని గోధూర్ తిమ్మాపూర్ , యామాపూర్ , వేములకుర్తి , భర్తీ పూర్ , మూలరాంపూర్ , ఏర్దండి , కొజన్ కొత్తూరు , కేశపూర్ , ఇబ్రహీంపట్నం , అమ్మకాపేట్ , డబ్బా వర్షకుండా కోమటి కొండాపూర్ గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కటకట లాడాయి. శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానంగా గోదావరికి భక్తుల తాకిడి ఎక్కువైంది. ఉదయం నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి నది ఒడ్డున ఉన్న శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఎర్దండి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ, మాల సంఘం ఆధ్వర్యంలో శివపార్వతి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.. కమిటీ సభ్యులు అంతా కలిసి డప్పు చప్పులతో గోదావరి నదికి వెళ్లి గంగాజలాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి గంగ నీళ్లతో లింగాభిషేకం చేశారు. వేదమంత్రాల సాక్షిగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఏటా జరిగే ఈ కళ్యాణమహోత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో శివాలయం దేవాలయాల్లో వేకుమజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు ప్రత్యేక పూజలు. శివపార్వతుల కళ్యాణం హాజరై భక్తులు భక్తి పాటలతో ఉపవాసంతో పాల్గొన్నారు సైదాపూర్ మండలంలోని గుజ్జులపల్లె గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు దర్శనానంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు మండల అధ్యక్షులు శ్రీ అంజి రెడ్డి ని శాలువా తో సన్మానించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు శ్రీ గంగాడి కృష్ణారెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి , అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి , సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంపాదన కోసం కాదు.. సర్వీస్ కోసమే వస్తున్నా..!



## ఉద్యోగ ఉపాధ్యాయ బంధువులారా ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి...

- **మీ సమస్యలన్నింటికీ పరిష్కార మార్గాలు చూపిస్తా..**
- **ఎమ్మెల్సీ నిధులన్నీ ఉపాధ్యాయ, అధ్యాపక విద్యారంగ క్షేత్రానికే ఖర్చు చేస్తా**
- **మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆదరించండి : మల్క కొమరయ్య విజ్ఞప్తి**

**కరీంనగర్, ఫిబ్రవరి 26 (జనంసాక్షి)**

**ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించడంలో** తానూ సైనికుడిలా పనిచేస్తానని, వారి ఆత్మగౌరవ గొంతుకగా నిలుస్తానని కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య అన్నారు. కొన్ని సంవత్సరాలుగా వివిధ డిమాండ్లు నెరవేరక అనుభవిస్తున్న వేదనకు పరిష్కార మార్గాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. నేడు పోలింగ్ సందర్భంగా ఉపాధ్యాయ, అధ్యాపకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని, గత పరిస్థితులన్నీ గమనించుకుని ఓటు వేయాలని కోరారు.

**సర్ నమస్తే.. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఎలా సాగింది...?**

**కొమరయ్య :** నమస్తే మిత్రమా.. ఎన్నికల ప్రచారం బాగానే సాగింది. ఎక్కడికెళ్లినా ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి మంచి స్పందన కనిపిస్తున్నది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇప్పటికే విస్తృతంగా పర్యటించాను. ఏ టీచర్ ను కలిసినా.. వారి సమస్యలు నా దృష్టికి తీసుకువస్తున్నారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే.. మండలిలో వాటిపై పోరాడుతాననే భరోసా వారికి ఇస్తూ.. ముందుకు కదులుతున్నాను.

**మీకు ఎవరితో పోటీ అనుకుంటున్నారు..?**

**కొమరయ్య :** అవును పీఆర్టీయూ నుంచి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కానీ ఉపాధ్యాయ, అధ్యాపక లోకం వీరిద్దరినీ నమ్మడం లేదు. ఆరేండ్లు సమయం ఇచ్చినా టీచర్ల సమస్యలపై సర్కారుతో పోరాడకుండా ఉన్న రఘోత్తం రెడ్డి అభ్యర్థిత్వాన్ని టీచర్లు బలపరచడం లేదు. పైగా ప్రభుత్వం317లాంటి చీకటి జీవో తెస్తున్న సందర్భంలో ఆయన ప్రశ్నించకుండా.. సర్కారు అడుగులకు మడుగులొత్తారు. ఈ ఎన్నికల్లో ఆయనకు ఎవరూ ఓటు వేసే పరిస్థితి లేదు. మరో వ్యక్తి వంగ మహేందర్ రెడ్డి గురించి చెప్పాలంటే.. ఆయన రియలెస్టేట్ దందా కోసం పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తి వదిలి.. బాగా డబ్బులు కమాయించి పీఆర్టీయూ నుంచి కోట్లు ఖర్చు పెట్టి టికెట్ తెచ్చుకున్నాడనే చర్చ నడుస్తున్నది. స్వయంగా పీఆర్టీయూ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన రఘోత్తం రెడ్డే ఈ విషయాన్ని మొన్నా ఈ మధ్య ప్రెస్ క్లబ్‌లో చెప్పారు. వంగ మహేందర్ రెడ్డి పీఆర్టీయూ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డికి రూ.12 కోట్లు ఇచ్చి టికెట్ తెచ్చుకున్నాడని, ఆ డబ్బులతో ఆయన నల్గొండ ఖమ్మం వరంగల్ స్థానం నుంచి ఎమ్మెల్సీగా బరిలో ఉన్నారని ఆరోపించారు. అట్లాంటి వ్యక్తిని టీచర్లు ఎలా నమ్ముతారు?






**ఏండ్ల చరిత్ర ఉన్న పీఆర్టీయూపై అవినీతి ఆరోపణలపై ఏమంటారు?**

**కొమరయ్య :** సంఘమేదైనా నేను గౌరవిస్తాను. మీరు అన్నట్టుగానే పీఆర్టీయూ పెద్ద సంఘంగా గుర్తింపు పొందిన మాట వాస్తవం. అయితే ఒకప్పటి విలువలు, నిజాయితీ, టీచర్ల సమస్యలపై చిత్తశుద్ధి ఇప్పుడు ఆ సంఘం రాష్ట్ర నాయకత్వంలో లేదు. ఇటీవలి అవినీతి ఆరోపణలే దానికి ఉదాహరణ. సంఘంలోని మెజార్టీ సభ్యుల మనోభావాలకు, ఆలోచనలకు ఏ మాత్రం గౌరవం ఇవ్వనప్పుడు.. ఆ సంఘం నాయకత్వంపై సభ్యులకు విశ్వాసం పోతుంది. ఇప్పుడు ఆ సంఘానికి గత 60 రోజుల నుంచి అధ్యక్షుడే లేరు. అందుకు సరైన వ్యక్తికే ఓటు వేయాలని పీఆర్‌టీయూ సభ్యులు కూడా నిర్ణయానికొచ్చారు. వంగ మహేందర్ రెడ్డి సోదరుడు ఎమ్మార్వో సంఘం రాష్ట్ర బాధ్యుడిగా ఉన్న రవీందర్ రెడ్డి అధికారిక దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులందాయి. పైగా అఫిడవిట్‌లో తన ఆస్తులు రూ. 1.19 కోట్లుగా పేర్కొన్న వంగ మహేందర్ రెడ్డి.. రూ.12 కోట్లు ఖర్చు పెట్టి టికెట్ ఎలా కొనుక్కున్నారనే చర్చ పీర్టీయూలో సాగుతున్నది.

**గత నేతల మాదిరిగానే మీరూ ఉండరని నమ్మకమేంటీ..?**

**కొమరయ్య :** మంచి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు ఉపాధ్యాయులందరికీ సమాధానం తెలియాలి. బీజేపీ నన్ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. తపస్ సహా15 ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు నాకు సంపూర్ణ, స్వచ్ఛంద మద్దతు ప్రకటించాయి. ఒక్క అవకాశం ఇస్తే.. బీజేపీ ఎమ్మెల్సీగా మండలిలో టీచర్ల సమస్యలపై కొట్లాడుతా. బీజేపీ ఎమ్మెల్యే కానీ, ఎంపీ కానీ, ఎమ్మెల్సీ కానీ తనను గెలిపించిన పార్టీని కాదని అధికార పార్టీలో చేరడం జరగనే జరగదు. పైగా బీజేపీ ఉపాధ్యాయ సమస్యలపై గత సర్కారుతో తెగించి కొట్లాడింది. స్థానికత కోసం మనం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణలో టీచర్లు వారి సొంత జిల్లాల్లో స్థానికేతరులుగా మారారు. గత సర్కారు తెచ్చిన 317 చీకటి జీవో రద్దు కోసం బీజేపీ ఎన్నో పోరాటాలు చేసింది. మండలిలో లేనప్పుడే ప్రజాక్షేత్రంలో టీచర్ల కోసం కొట్లాడినం.. రేపు మండలికి వెళ్తే తప్పకుండా టీచర్ల సమస్యలపై గొంతెత్తుతాం.

**మీరు గుర్తించిన అంశాలపై చివరగా ఏం చెప్తారు..?**

**కొమరయ్య :** ఉపాధ్యాయులను కలిసినప్పుడు ఎక్కువ మంది పీఆర్సీ, డీఏల పెండింగ్, బిల్లుల బకాయిలు, రిట్కైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డులు, 317 జీవో, సీపీఎస్ రద్దు, కామన్ సర్వీస్ రూల్స్ లాంటి ప్రధాన సమస్యల గురించి చెప్పారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ స్కూల్స్, పాలిటెక్నిక్, సింగరేణి ఉమెన్స్ కాలేజీలు.. ఇలా భిన్న రకాల స్కూళ్లలో పని చేస్తున్న టీచర్లు, అధ్యాపకులకు భిన్న సమస్యలు ఉన్నాయి. ఉరెగ్యులరైజేషన్, పే స్కేలు అమలు వంటి కొన్ని ఆర్థికపరమైనవి, కొన్ని ఆర్థికేతర సమస్యలు ఉన్నాయి. ఇలాంటి అన్ని సమస్యలపై నాకు సంపూర్ణ అవగాహన ఉన్నది. వాటి పరిష్కారానికి నా దగ్గర స్పష్టమైన ప్రణాళిక ఉంది. ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే.. ప్రతి జిల్లాలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటా. ఎమ్మెల్సీ నిధులను ఉపాధ్యాయ, అధ్యాపక విద్యారంగ క్షేత్రానికి మాత్రమే ఖర్చు పెడతా. నేను సంపాదన కోసం రావడం లేదు. సర్వీస్ కోసం మాత్రమే వస్తున్నా. ఉద్యోగ, ఉపాధ్యాయ బంధువులారా నన్ను ఎమ్మెల్సీగా ఆశీర్వదించి, పెద్దల సభకు పంపండి. **మీ సేవకుడిగా పని చేస్తా..!**

# మార్పు రావాలంటే కొమరన్న గెలవాలె..!

### సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం

### సర్కారును ప్రశ్నించాలంటే కొమరన్ననే సరైనోడు

### గత ఎమ్మెల్సీలంతా సర్కారుకు అంటకాగినోళ్లేనని అభిప్రాయాలు

**కరీంనగర్ (జనంసాక్షి) :** కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో టీచర్లు, లెక్చరర్లు మార్పు కోరుకుంటున్నారు. ఇప్పటివరకూ ఆ స్థానంలో కేవలం పీఆర్టీయూ సంఘానికి చెందిన నేతలే ఎమ్మెల్సీగా ఎన్నిక అవుతూ వచ్చారు. అయితే, వాళ్లు టీచర్ల సమస్యలను ప్రభుత్వాల వద్ద తాకట్టు పెట్టి, పరిష్కారం చేయలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ క్రమంలో 'కరీంనగర్' టీచర్ సెగ్మెంట్ లో మార్పు రావాలి.. మల్క కొమరన్న గెలవాలే అనే నినాదంతో సోషల్ మీడియాలో ప్రచారం సాగించారు.

బీజేపీ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్క కొమరయ్య పోటీ చేస్తున్నారు. ఆయనకు తపస్ తోపాటు, బీసీటీఏ, టీసీపీఎస్ఈఏ, మోడల్ స్కూల్ టీచర్ల సంఘం, టీపీటీయూ, హెడ్మాస్టర్ల సంఘం, టీటీయూ ..ఇలా సుమారు 20 సంఘాలు మద్దతు ఇస్తున్నాయి. ఉమ్మడి నాలుగు జిల్లాల పరిధిలోని సర్కారు, ప్రైవేటు, గురుకులాలు, జూనియర్, డిగ్రీ కాలేజీలు,



మోడల్ స్కూళ్లు, కేజీబీవీల్లోని టీచర్లను కలుస్తూ విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. వీరికితోడూ బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీ.. ఇతర సంఘ్ అనుబంధ సంఘాల నేతలు ప్రచారంలో కీలకంగా వ్యవహరించారు. ఈ క్రమంలో టీచర్ల సమస్యలు ఆయనకు వారు ఏకరువు పెట్టారు. గతంలో ఎమ్మెల్సీలుగా గెలిచిన వారంతా టీచర్ల సమస్యలను పట్టించుకోలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఎవ్వరు గెలిచిన అధికార పార్టీకి మద్దతుగా మారిపోయారు. ఈ క్రమంలో డైరెక్ట్ గా ప్రతిపక్ష పార్టీ బీజేపీ నుంచి పోటీలో ఉన్న మల్క కొమరయ్య వైపు టీచర్లు చూస్తున్నారు. గతంలో జీవో 317 వచ్చిన సమయంలో దానికి వ్యతిరేకంగా,అప్పటి బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్ బండి సంజయ్ పెద్దఎత్తున పోరాడారు. ఇవన్నీ గుర్తుచేసుకుంటున్నారు. ప్రస్తుతం పీఆర్టీయూ నేతలు ముగ్గురు పోటీలో ఉండటంతో.. వారిని గెలిపించినా పెద్దగా ఉపయోగం లేదనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో విద్యారంగంలో, టీచర్ల బతుకుల్లో మార్పు రావాలంటే మల్క కొమరయ్య గెలవాల్సిందేనని టీచర్లు భావిస్తున్నారు.

**బీసీ వాదంతో మరింత లాభం..**

ప్రస్తుతం రాష్ట్రంలో బీసీ వాదం బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో బహుజన వాది, బీసీ నేత మల్క కొమరయ్య విజయానికి ఇది కూడా దోహద పడే అవకాశం కన్పిస్తోంది. ఇప్పటికే బీసీ సంఘాల నేతలు, బీసీ టీచర్ల సంఘాలు, ఎస్సీ ఎస్టీ టీచర్ల సంఘాలు ఆయనకు మద్దతు ప్రకటించి, ప్రచారాన్ని కొనసాగించాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఈ వాదం బలంగా వ్యాప్తిచెందింది. బీసీ సంక్షేమ సంఘాలతో సహా యువజన సంఘాల వరకూ బీసీ అభ్యర్థుల గెలుపును ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. దీనికితోడు టీచర్ల మద్దతు కూడా బలంగా ఉండటంతో మల్క కొమరయ్య అన్నింటా ముందంజలో ఉన్నట్టు సర్వేలతో పాటు సర్వత్రా అభిప్రాయాలు ఉన్నాయి.